RNI NO : TELTEL/2023/88524

మెదక్ టుడే
దిన పత్రిక

దీపం మట్టితో చేసిందా,.
బంగారంతో చేసిందా..
అనేది ముఖ్యం కాదు..
అది చీకటిని ఎంతవరకు
దూరం చేసిందనేది ముఖ్యం

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 203
బుధవారం, జూలై 08, 2026 , పేజీలు - 4 వెల : 2/-

## డిజిటల్ గవర్నెన్స్‌తో పారదర్శక

# పరిపాలన అందిస్తాం

: సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, జులై 7 :** కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి సచివాలయంలో ఈరోజు(మంగళవారం) ఉన్నతా ధికా రులతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అం శాలపై దిశానిర్దేశం చేశారు. డిజిటల్ గవర్నెన్స్ దిశగా ప్రణాళికలు సిద్ధం చేసి, అవ సరమైన చట్టాలను రూపొందించాలని అధికా రులను ఆదేశించారు. పరిపాలన వ్యవస్థను పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేస్తూ ముం దుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు.ప్రజలకు మెరుగైన సేవలను అందించడంతో పాటు సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేర్చేందుకు డిజిటల్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందని సీఎం సూచి ం చారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతా లు అందించేందుకు వివరాలను పూర్తిగా డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. వివిధ విభాగాల్లోని కాం ట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు, బ్యాంక్ అకౌంట్ వివరాలను డిజిటలైజ్ చేయాలని నిర్దేశించారు. డిజిటల్ గవర్నెన్స్‌పై పూర్తిస్థాయి కసరత్తు చేసేందుకు ఒక కమిటీని నియమి స్తున్న ట్లు తెలిపారు. 100 రోజుల్లో ఆ కమిటీకి నివేదిక సమర్పించి ఒక కొలిక్కి తీసుకురాలని ఆదేశి ంచారు. ప్రభుత్వం చెల్లింపులు చేసినా సమ యానికి ఉద్యోగులకు జీతాలు చెల్లించని కాం ట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

### ఇండోనేషియా పార్లమెంట్‌లో ప్రసంగం..

## పట్నాయక్‌పై మోదీ ప్రశంసలు



**ఒడిశా:** మూడు దేశాల పర్యటన కోసం సోమవారం బయలుదేరిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. ముందుగా ఇండోనేషియా చేరుకు న్నారు. అక్కడ ఆయనకు ప్రభుత్వం నుంచి ఘనస్వాగతం లభించింది. మంగ ళవారం మోదీ ఇండోనేషియా పార్లం ట్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఇండోనేషియా స్వాతంత్ర్య పోరాటానికి భారత్ ఇచ్చిన మద్దతు.. ఆ సమయంలో ఆ దేశ ప్రధాని, అధ్యక్షుడ్ని భారత వైమానిక దళం పైలట్, ఒడిశా మాజీ సీఎం బిజూ పట్నాయక్, ఆయన భార్య డచ్ సైన్యాన్ని ఎదురించి కాపాడిన విధానం గురించి ప్రస్తావించారు.ఇండోనేషియా పర్యటనలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. ఒడిశా మాజీ ముఖ్యమంత్రి బిజూ పట్నాయక్‌పై ప్రశంసలు కురిపించారు. ఇండోనేషియా స్వాతంత్ర్యంలో బిజు పట్నాయక్ పోషించిన పాత్రను మోదీ కొనియాడారు. జకార్తాలోని ఇండోనేషియా పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాని.. "మన రెండు దేశాలూ దాదాపు ఒకే సమయంలో స్వాతంత్ర్యం పొందాయి.. ఇండోనేషియాకు 1945లో.. భారత్ 1947లో పరాయి పాలన నుంచి విముక్తి లభించింది" అని అన్నారు.స్వతంత్ర దేశాలుగా సార్వభౌమాధికారం విషయంలో ఐక్యరాజ్యసమితిలో ఇండోనేషియా స్వాతంత్ర్య ఉద్యమానికి మద్దతుగా భార్ ఒక 'బలమైన గొంతుకగా' నిలిచిందని ఆయన తెలిపారు. "ఆ కాలంలో గౌరవనీయ బిజు పట్నాయక్ పోషించిన పాత్ర, ఇండోనేషియా ప్రధానమంత్రి సుతాన్ షహ్రిర్, ఉపాధ్యక్షుడు మహమ్మద్ హట్టాలను సురక్షితంగా భారతదేశానికి తీసుకువచ్చిన తీరు.. మన రెండు దేశాలను మరింత దగ్గర చేసింది" అని పేర్కొన్నారు.

## ఉద్యోగుల వేతనాల

### పై రేవంత్ కీలక నిర్ణయం, తాజా ఆదేశాలు..!!



**హైదరాబాద్, జులై 7 :**ముఖ్యమంత్రి రేవంత్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఉద్యోగుల జీతాలపై అధికా రులకు స్పష్ట మైన ఆదేశాలు ఇచ్చా రు. ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేసినప్పటికీ, ఉద్యోగుల కు సమయానికి జీతాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేసే ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకో వాలని అధికారులకు తేల్చి చెప్పారు. డిజిటల్ గవర్నెన్స్ దిశగా ప్రణాళికలు సిద్ధం చేసి, అవసరమైన చట్టాలను రూపొందించండని ఆదేశించారు. పరిపాలన వ్యవస్థను పూర్తి స్థాయిలో డిజిటలైజ్ చేస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్ అధికారులకు కీలక సూచనలు చేసారు. రాష్ట్రంలో డిజిటల్ గవర్నెన్స్ దిశగా సమగ్ర ప్రణాళికలను సిద్ధం చేసి అవసరమైన మేరకు చట్టాలను రూపొందించాలని చెప్పారు. రాష్ట్రంలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై ముఖ్యమంత్రి ఉన్నతాధికా రులతో సమీక్షించారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించడంతో పాటు సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరే విధంగా అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు,స్పష్టంగా చెప్పారు.

## సింగరేణికి కేంద్రం పూర్తి

# సహాయ సహకారాలు

: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**న్యూఢిల్లీ, జులై 7:** దేశాభివృద్ధి విషయంలో సహకార సమాఖ్య విధానంతో అన్ని రాష్ట్రాలు కలిసి ముందుకెళ్లాల్సిన అవసరం ఉం దని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు(మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ సింగరేణి కోల్ కాలరీస్ లిమిటెడ్(రాజజూ) అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం గత 12 ఏళ్లుగా అన్ని రకాలుగా సహాయ సహ కారాలు అందిస్తోందని తెలిపారు. 39 వర్కింగ్ మైన్స్‌లో 21 అండర్ గ్రౌండ్ మైన్స్, 18 ఓపెన్ కాస్ట్ మైన్స్ ఉన్నాయని.. సుమారు 6 నుంచి 8 జిల్లాల్లో సింగరేణి బొగ్గు గనులు విస్తరించి ఉన్నాయని అన్నారు. లక్షలాది ప్రజల గుండెచప్పుడు సింగరేణి అని వెల్లడించారు.సింగరేణికి సంబంధించిన మేజర్ మైనింగ్



ప్రాజెక్టుల ఎన్విరాన్మెంటల్, ఫారెస్ట్ క్లియరెన్స్‌లను వేగవంతం చేయడంలో కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమంలోనూ సింగరేణి కార్మికులు భాగస్వాములయ్యారని తెలిపారు. కార్మికుల ధైర్యాన్ని తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మరిచిపోరన్నారు. ఒడిశాలో నైనీ కోల్ బ్లాక్ సింగరేణికి వచ్చేలా కృషి చేసినట్లు తెలిపారు. సింగరేణి పురో గతికి తన వంతు సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. తెలం గాణతో పాటుగా ఇతర రాష్ట్రాల్లో జరిగే బొగ్గు గనుల వేలంలో పాల్గొనేలా సింగరేణి ప్రయత్నాలు చేస్తోందని తెలిపారు. నైనీ కోల్ బ్లాక్‌లో సుమారు 340 మిలియన్ టన్నుల బొగ్గు రిజర్వ్ ఉన్నాయన్నారు. 30 నుంచి 35 సంవత్సరాలకు సరిపోయే బొగ్గు ఉందని తెలిపారు. ఏటా 10 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే అవకాశం సింగరేణికి లభించిందని.. దీని వల్ల సింగరేణికి సుమారు రూ.75 వేల కోట్ల రెవెన్యూ వచ్చే అవకాశం ఉం దన్నారు.సింగరేణికి తాడిచర్ల-2 బొగ్గు గనులు కేటాయించామని కిషన్ రెడ్డి తెలిపారు. తాడిచర్ల-2 బొగ్గు తీసుకున్నామన్నారు.

## టీఆర్ఎస్ పార్టీ పేరుపై కవితకు

# ఢిల్లీ హైకోర్టులో ఊరట..



**న్యూఢిల్లీ:** టీఆర్ఎస్ (తెలంగాణ రక్షణ సేన) పార్టీ పేరు కేటాయింపు వివాదంలో కల్వకుంట్ల కవితకు ఢిల్లీ హైకోర్టులో తా త్కాలిక ఊరట లభించింది. టీఆర్ఎస్ పేరును కేటాయించడం సాధ్యం కాదంటూ కేంద్ర ఎన్నికల సంఘం ఈ ఏడాది మే 12, జూన్ 23 తేదీల్లో నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. దీనిపై వారం రోజుల్లో సమాధానం ఇవ్వడానికి కవితకు అ వకాశం కల్పిస్తూ ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ వ్య వహారంలో ఎన్నికల సంఘం నోటీసులకు ఇప్పటివరకు స్పం దించని కవిత.. నేరుగా ఈరోజు(మంగళవారం) ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు.ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం వారం రోజుల్లో కవిత తన అభిప్రాయాలను తెలిపిన తర్వాత వ్యక్తిగతంగానూ ఆమె వాదనలు విని తుది నిర్ణయం తీసు కోవాలని ఈసీకి హైకోర్టు సూచించింది. విచారణ సం దర్భంగా ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది కీలక అంశాలను కోర్టు దృ ష్టికి తీసుకువచ్చారు. ఇప్పటికే టీఆర్ఎస్ పేరుతో పోలిక ఉన్న రెండు రాజకీయ పార్టీలు నమోదై ఉన్నందున అదే పేరును కవి తకు కేటాయించడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని తెలి పారు. అంతేకాకుండా టీఆర్ఎస్ పేరుపై వెయ్యికి పైగా అభ్య ంతరాలు వచ్చాయని, గతంలో ఇలాంటి వ్యవహారాల్లో ఎవరికీ వ్యక్తిగతంగా వాదనలు వినడానికి అవకాశం వివరించారు.

### 'సీఎం పర్యటనలను మేము నియంత్రించాలా?'

## డీఎంకేపై సుప్రీంకోర్టు ఆగ్రహం



**తమిళనాడు:** గతేడాది తమిళనాడులోని కరూర్ జిల్లాలో జరిగిన తొక్కిసలాట ఘటనపై సీబీఐ విచారణ కొనసాగిస్తోంది. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి విజయ్ కరూర్ జిల్లాకు వెళ్లనుండగా.. ఆయన పర్యటనపై ప్రతిపక్ష డీఎంకే అభ్యంతరాలు వ్యక్తం చేసింది. బాధిత కుటుంబాలను కలిసి.. వారికి ఆర్థిక సాయం అందజేయాలని విజయ్ నిర్ణయించగా.. ఇది సాక్షులను ప్రభావితం చేయడమేనని డీఎంకే వాదించింది. అందుకే ఆయన బాధితులతో కలవకుండా అడ్డుకోవాలని సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం గమనార్హం. కానీ, దీనిపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.తమిళనాడులోని గతేడాది జరిగిన కరూర్ జిల్లాలో తొక్కిసలాట ఘటన నేపథ్యంలో డీఎంకే దాఖలు చేసిన పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత జోసెఫ్ విజయ్ (జవీ ఎఱయిఖఎ) జులై 10న తొలిసారి కరూర్ పర్యటనకు వెళ్లనున్నారు. ఈ క్రమంలో తొక్కిసలాట మృతుల కుటుంబాలతో సీఎం కలవకుండా.. బహిరంగ ప్రకటనలు చేయకుండా నిరోధించాలని డీఎంకే చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తప్పుబట్టింది.

## ఇరాన్‌తో డీల్ కుదరాల్సిందే..

### లేదంటే ముగింపు తప్పదు.. ట్రంప్ వార్నింగ్!



**వాషింగ్టన్, జులై 7:** ఒకవైపు శాంతి చర్చలు జరుగుతున్నప్పటికీ, ఇరాన్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తన దూకుడు వైఖరిని ప్రదర్శించారు. ఇరాన్‌తో తాము శాంతి ఒప్పందమైనా చేసుకుంటామని, లేదంటే ఆ చాప్టర్‌ను పూర్తిగా ముగిస్తామని టెహ్రాన్‌కు కఠినమైన హెచ్చరికలు జారీ చేశారు. ఒకవేళ అమెరికా అనుకుంటే.. కొన్ని గంటల్లో ఇరాన్ దేశ మౌలిక సదుపాయాలను పూర్తిగా కుప్పకూల్చే సామర్థ్యం తమకు ఉందంటూ ట్ర ంప్ స్పష్టం చేశారు.ఇరు దేశాల మధ్య శాంతిని నెలకొల్పేందుకు వీలుగా 60 రోజుల పాటు తాత్కాలిక కాల్పుల విరమణ ప్రకటించిన సంగతి తెలిసిందే.

# రూ.౯,౦౭౬ కోట్ల పెట్టుబడులు

## 10,531 ఉద్యోగాలు..!!

**అమరావతి:** ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక సూచన చేసారు. రైతు కుటుంబాలకు అదనపు ఆదాయం సమకూర్చేలా..వారు ఎంట్రప్రెన్యూర్లుగా ఎదిగేలా పారిశ్రామికీకరణ జరగాలని సూచించారు. ఆ దిశగా పెట్టబడులు రావాలని ఆకాంక్షించారు. భవిష్యత్‌లో పెరిగే ఇథనాల్ డిమాండ్‌ను అందిపుచ్చుకోవాలని చెప్పారు. సంపద సృష్టి, సర్క్యులర్ ఎకానమీ అనేది ప్రభుత్వ విధానం గా చంద్రబాబు చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో కొత్త పెట్టుబడుల కు ఆమోదం తెలిపారు.



19వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశాన్ని ముఖ్యమంత్రి నిర్వహించారు. ఈ సమావేశంలో మొత్తం 11 ప్రాజెక్టులకు సంబంధించి రూ.9,076.11 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. దీంతో 10,531 ఉద్యోగాలు రాష్ట్రానికి రానున్నాయని వెల్లడించారు. కాగా, ఇదే సమయంలో చంద్రబాబు కీలక సూచనలు చేసారు. ఇథనాల్ బ్లెండింగ్ 40 శాతానికి పెంచితే... మొక్కజొన్న రైతులకు అదనపు ఆదాయం వస్తుందన్నారు. ఇథనాల్ తయారీ రంగంలో ప్రోత్సహించాలన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయం: టీయూడబ్ల్యూజే జిల్లా మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



**పటాన్‌చెరు, జూలై 07: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
ఈనెల 9వ తేదీన సంగారెడ్డిలోని టీఎన్జీవో భవన్‌లో జరగనున్న తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు రుమాండ్ల అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. పటాన్‌చెరు మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టులతో కలిసి ఆయన మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రుమాండ్ల అనిల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పర్చ శ్రీనాథ్ మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న యూనియన్, ఈ మహాసభల్లో కొత్త జిల్లా కమిటీలను ఎన్నుకోనున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామని, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా తీర్మానాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ తొలిసారి సంగారెడ్డి జిల్లాకు వస్తున్న సందర్భంగా వారికి ఘన స్వాగతం పలుకుతామని చెప్పారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు నర్రా రామారావు, సయ్యద్ సులేమాన్, కాశీపతి, పత్తి నరసింహ, ఏబీఎన్ యాదగిరి, బసవేశ్వర్, బాలు, శ్రీనివాసరెడ్డి, బీసీఎన్ శ్రీనివాస్, మడపతి శేఖర్, వివేక్, కోటేష్, శివాజీ, ప్రభాకర్ యాదవ్, ఉప్పరి రాజు సిద్దు, రాము, సంజీవ, మాజీద్ అలీ, సలీం, విజయ్ కుమార్, బండి పురుషోత్తం, శంకర్, రాము, దశరత్, సంతోష్, రాజు, రాము తదితరులు పాల్గొన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని జర్నలిస్టులందరూ అధిక సంఖ్యలో హాజరై ఈ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**- యాంటీ ర్యాగింగ్ కమిటీలను సమర్థవంతంగా నిర్వహించాలి**




**మెదక్,జులై,7,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)**
నూతన విద్యార్థుల పట్ల స్నేహపూర్వకంగా వ్యవహరించాలి,మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ కళాశాలలు, హాస్టళ్లు ప్రారంభమైన నేపథ్యంలో నూతనంగా చేరిన విద్యార్థుల పట్ల సీనియర్ విద్యార్థులు స్నేహపూర్వ కంగా, గౌరవప్రదంగా వ్యవహరించాలని మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ సూచించారు.ర్యాగింగ్ అనేది చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని, విద్యాసంస్థల్లో ర్యాగింగ్‌కు ఎలాంటి అవకాశం లేకుండా యాజమాన్యాలు, అధ్యాపకులు, విద్యార్థులు కలిసి కట్టుగా పనిచేయాలని తెలిపారు. నూతన విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేయడం, అవమానించడం, శారీరక లేదా మానసిక వేధింపులకు పాల్పడడం వంటి చర్యలు చట్టరీత్యా కఠిన చర్యలకు దారితీస్తాయని హెచ్చరించారు. విద్యాసంస్థల యాజమాన్యాలు యాంటీ ర్యాగింగ్ కమిటీలను ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. హాస్టళ్లలో వార్డెన్లు ప్రత్యేక నిఘా ఉంచి విద్యార్థులకు సురక్షితమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని కోరారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు ర్యాగింగ్ దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించి, ఎలాంటి వేధింపులు ఎదురైనా వెంటనే కళాశాల యాజమాన్యానికి లేదా పోలీ సులకు సమాచారం అందించాలని సూచించారు. మెదక్ జిల్లా పోలీసు శాఖ విద్యాసంస్థల పరిసరా ల్లో ప్రత్యేక నిఘా కొనసాగిస్తుందని, ర్యాగింగ్‌కు పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసు కుంటామని ఎస్పీ స్పష్టం చేశారు. విద్యార్థులు ఎలాంటి సమస్య ఎదురైనా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని, వారి భద్రతకు జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

# ఈవీఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





**మెదక్,జులై,7,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)** నెలవారీ తనిఖీ షెడ్యూల్‌లో భాగంగా మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మంగళవారం ఈవీఎం( ఈవీఎం) గోదామును వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు.ఈ సందర్భంగా గోదాంలో భద్రపరిచిన ఈవీఎంల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, సీసీటీవీ పర్యవేక్షణ వ్యవస్థ, ప్రవేశ నియంత్రణ చర్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే గోదాం వద్ద అమలులో ఉన్న భద్రతా ప్రమాణాలు, రికార్డుల నిర్వహణను పర్యవేక్షించారు.ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా భారత ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ తనిఖీలో ఎన్నికల విభాగ అధికారులు, సంబంధిత సిబ్బంది, పాల్గొన్నారు.


# సిద్ధార్థ ఎంక్లేవ్‌లో నిబంధనలకు పాతర: అనుమతులు లేని పెంట్ హౌస్‌ల అక్రమ నిర్మాణాలు!

**- పాత పర్మిషన్లే రక్షణ కవచాలు.. నిబంధనలను తుంగలో తొక్కుతున్న అక్రమార్కులు**
**- టౌన్ ప్లానింగ్ అధికారుల మౌనం వెనుక మతలబు ఏంటి?**









**అమీన్‌పూర్, జూలై 07:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
ఒకప్పుడు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్నప్పుడు తీసుకున్న పాత అనుమతులను అడ్డుపెట్టుకుని, ప్రస్తుతం జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ నిబంధనలను బేఖాతరు చేస్తూ అక్రమ పెంట్ హౌస్‌లను నిర్మిస్తున్న వైనం అమీన్‌పూర్ పరిధిలోని పటేల్‌గూడ 'సిద్ధార్థ ఎంక్లేవ్'లో వెలుగుచూసింది. జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటంతో, నిబంధనలకు విరుద్ధంగా భవనాలపై పెంట్ హౌస్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి.గ్రామ పంచాయతీ పర్మిషన్లు.. అక్రమ పెంట్ హౌస్‌ల కట్టడాలు!సిద్ధార్థ ఎంక్లేవ్‌లోని చాలా భవనాలకు గతంలో గ్రామ పంచాయతీ నుంచి కేవలం జిం2 (గ్రౌండ్ ప్లస్ రెండు అంతస్తులు) వరకు మాత్రమే అనుమతులు ఉన్నాయి. కానీ, అమీన్‌పూర్ జిహెచ్ఎంసి మారిన తర్వాత, నిబంధనల ప్రకారం అదనపు అంతస్తుల నిర్మాణానికి లేదా పెంట్ హౌస్‌ల ఏర్పాటుకు మున్సిపల్ అధికారుల నుంచి ప్రత్యేకంగా అనుమతులు తీసుకోవాలి. అయితే, అక్రమార్కులు పాత పత్రాలనే ఆయుధాలుగా మార్చుకుని, ఎటువంటి మున్సిపల్ అనుమతులు లేకుండానే పెంట్ హౌస్‌లను నిర్మిస్తూ బరితెగిస్తున్నారు.ప్రశ్నిస్తున్నాం.. సమాధానం చెప్పేదెవరు?నిర్మాణ రంగ నిబంధనలను తుంగలో తొక్కుతున్న యజమానుల తీరుపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన మున్సిపల్ అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారు? నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ పెంట్ హౌస్‌ల నిర్మాణాల వెనుక ఉన్న 'మామూళ్ల' బాగోతంపై విచారణ ఎందుకు జరగడం లేదు? అని స్థానికులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసున్నారు.సెట్ బ్యాక్స్ గాలికి: అక్రమ పెంట్ హౌస్‌ల నిర్మాణాల కోసం కనిష్టంగా ఉండాల్సిన ఖాళీ స్థలం కూడా వదలకుండా గోడలు నిర్మిస్తున్నారు. దీనివల్ల అత్యవసర సమయాల్లో అగ్నిమాపక వాహనాలు కూడా కాలనీలోకి వచ్చే పరిస్థితి లేదని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.మౌలిక సదుపాయాలపై భారం: అనుమతికి మించి నిర్మిస్తున్న ఈ పెంట్ హౌస్‌ల వల్ల డ్రైనేజీ వ్యవస్థపై తీవ్ర భారం పడుతోంది. పైపులైన్లు పొంగిపొర్లి మురుగునీరు రోడ్లపైకి వస్తుండటంతో కాలనీలో అపరిశుభ్రమైన వాతావరణం నెలకొంది.అధికారుల 'పగటి'వేషాలు: పగలు, రాత్రి తేడా లేకుండా నిర్మాణాలు జరుగుతుంటే, ప్లానింగ్ అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక పెద్ద ఎత్తున 'డీల్స్' జరిగాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల 'పగటి'వేషాలు: పగలు, రాత్రి తేడా లేకుండా నిర్మాణాలు జరుగుతుంటే, ప్లానింగ్ అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక పెద్ద ఎత్తున 'డీల్స్' జరిగాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.స్థానికుల డిమాం డ్:"నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఈ అక్రమ పెంట్ హౌస్‌లను తక్షణమే కూల్చివేయాలి. నిబంధనలను గాలికొదిలి, అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో పెద్ద ఎత్తున నిరసనలు చేపడతాం" అని కాలనీవాసులు హెచ్చరి స్తున్నారు.ఇప్పటికైనా జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ స్పం దించి, సిద్ధార్థ ఎంక్లేవ్‌లోని అక్రమ పెంట్ హౌస్‌ల నిర్మాణాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.

# ప్రకృతి పరిరక్షణకు ప్రతిరూపంగా వనమహోత్సవం: బీఆర్ఎస్ నేత కాట సునీత

**మొక్కలు నాటిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు.. ఇంటింటికీ మొక్కల పంపిణీ**






**అమీన్ పూర్, జూలై 07:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
పర్యావరణ పరిరక్షణలో భాగంగా, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కాట సునీత నేతృత్వంలో పార్టీ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా పలు మొక్కలను నాటారు.ఈ సందర్భంగా కాట సునీత మాట్లాడుతూ, పెరుగుతున్న కాలుష్య నివారణకు, భావి తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించడానికి మొక్కలు నాటడమే ఉత్తమ మార్గమని పేర్కొన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, పచ్చని తెలంగాణ నిర్మాణంలో ప్రతి కుటుంబం భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు."ప్రతి ఇంటికి -- ప్రతి షాపుకు ఒక మొక్క"కార్యక్రమంలో భాగంగా "ప్రతి ఇంటికి -- ప్రతి షాపుకు ఒక మొక్క" అనే నినాదంతో స్థానిక ప్రజలకు పెద్ద ఎత్తున మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ప్రత్యేకత ఏమిటంటే, పంపిణీ చేసిన ప్రతి మొక్కకు బీఆర్ఎస్ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) చిత్రంతో కూడిన స్టిక్కర్‌ను అమర్చారు. కేసీఆర్ పర్యావరణ స్పృహను, స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ వినూత్న ప్రయత్నం చేశామని నాయకురాలు తెలిపారు."పచ్చని తెలంగాణే మన లక్ష్యం""ప్రతి ఇంటికి ఒక మొక్క... ప్రతి మొక్కపై కేసీఆర్ స్ఫూర్తి... పచ్చని తెలంగాణే మన లక్ష్యం" అని నినదిస్తూ, మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతను కూడా ప్రజలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# భారతి నగర్ డివిజన్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**-- శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌ను కలిసిన మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి**





**రామచంద్రపురం, జూలై 07:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
పటాన్‌చెరు నియోజకవర్గంలోని భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి నేడు శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ ని కలిసి డివిజన్‌కు సంబంధించిన పలు ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులపై వినతిపత్రం అందజేశారు. బీడీఎల్ కాలనీలో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు కంపౌండ్ వాల్ నిర్మాణం, స్టార్మ్ వాటర్ డ్రెయిన్ మరమ్మతు పనులను తక్షణమే మంజూరు చేసి ప్రారంభించాలని ఆమె వినతిపత్రంలో కోరారు.అదేవిధంగా, బొంబాయి కాలనీ కమ్యూనిటీ హాల్ అద్దె ఛార్జీలను సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఎంఎంటీఎస్ నుంచి అన్నమయ్య ఎన్‌క్లేవ్ వరకు బీటీ రోడ్డు నిర్మాణం,ఫెన్సింగ్ ఏరియా మరియు ఎల్ఐజీ కాలనీలో హౌస్ నెం. 511 సమీపంలోని షెడ్ నిర్మాణం, సంబంధించిన పెండింగ్ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ సమస్యలను సానుకూలంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# అణు నిర్మాణాల గణిత నమూనాపై పరిశోధనకు పీహెచ్.డీ.

**పటాన్ చెరు, జులై 07:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత, గణాంక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని జైనా ప్రణవి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'టోపోలాజికల్ సూచికలను ఉపయోగించి అణు నిర్మాణాల గణిత నమూనా రూపకల్పన: గ్రాఫ్ సైద్ధాంతిక విధానం'పై ఆమె పూర్తి స్థాయి పరిశోధక విద్యార్థిగా అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జె. విజయశేఖర్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ డాక్టరల్ పరిశోధన, గణనపరంగా అధిక శ్రమతో కూడిన క్వాంటం-రసాయన పద్ధతులపై ఆధారపడకుండా, అణు నిర్మాణాలకు నమూనా రూపొందించడానికి, వాటి భౌతిక, రసాయన ధర్మాలను కచ్చితంగా అంచనా వేయడానికి గ్రాఫ్ సిద్ధాంతం యొక్క అనువర్తనాన్ని అన్వేషిస్తుందని వివరించారు. ఈ పరిశోధన, అలిఫాటిక్ కీటోన్లు, కొవ్వు ఆమ్లాలు, క్యాన్సర్ నిరోధక సమ్మేళనాలతో సహా వివిధ రకాల అణువులను విశ్లేషించడానికి టోపోలాజికల్ సూచికల ఆధారంగా గణిత నమూనాలను అభివృద్ధి చేసిందన్నారు. ఈ



నమూనాలు బాష్పీభవన స్థానం, ద్రవీభవన స్థానం, మోలార్ ఘనపరిమాణం, ఎంథాల్పీ, పోలరైజేషన్ వంటి కీలక అణు ధర్మాలను అధిక కచ్చితత్వంతో విజయవంతంగా అంచనా వేసినట్టు తెలిపారు. ఈ అధ్యయనం గ్రాఫ్ సిద్ధాంతాన్ని మాలిక్యులర్ మోడలింగ్ కోసం ఒక సరళమైన, నమ్మదగిన, గణనపరంగా సమర్థవంతమైన విధానంగా రుజువు చేస్తుందన్నారు. ఇది కంప్యూటేషనల్ కెమిస్ట్రీ, ఫార్మాస్యూటికల్ పరిశోధన, మెటీరియల్స్ సైన్స్, ఔషధ ఆవిష్కరణలో ముఖ్యమైన అనువర్తనాలను అందిస్తుందని తెలిపారు. ఇది గ్రాఫ్ సిద్ధాంతం, మాలిక్యులర్ సైన్స్ మధ్య సంబంధాన్ని బలోపేతం చేయడం ద్వారా అభివృద్ధి చెందుతున్న గణిత రసాయన శాస్త్ర రంగాన్ని కూడా బలపరుస్తుందన్నారు. అదే సమయంలో, కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషిన్ లెర్నింగ్ ను ఏకీకృతం చేసే భవిష్యత్తు పరిశోధనలకు బలమైన పునాదిని అందిస్తుందని వివరించారు. డాక్టర్ ప్రణవి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, గణిత, గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర జాదవ్ గణేష్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పోరాట జెండా.. చేగుంటలో ఎమ్మార్పీఎస్ పండగ!




**చేగుంట జులై 7 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం, త్యాగాల పునాదుల మీద నిర్మించబడ్డ చరిత్రను పలకరిస్తే ఖచ్చితంగా ఒక పేరు గర్జిస్తుంది. కాలం కడుపుతో ఉండి కొందరు వీరులకు జన్మనిస్తే, అలా అంటరాని కొలిమిలోంచి పుట్టి, అణగారిన సమాజం తలెత్తుకొని బతికేలా చేసిన విప్లవాత్మక యోధుడే మాన్యశ్రీ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ. ఆయన జన్మదినాన్ని, అలాగే ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చేగుంట మండల కేంద్రంలో వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. 'దళిత రత్న' శ్రీ కొలుపుల రామస్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఉ రుక్మాపూర్ ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ఎమ్మార్పీఎస్ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ విజయవంతమైన వేడుకకు ముఖ్య అతిథిగా చేగుంట మండల ఉపసర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, మండల సలహాదారులు నీల రాములు, కొన్మంద శంకర్ మాదిగ, ఏకలవ్య సంఘం జిల్లా అధ్యక్షులు ఎరుకల లక్ష్మీనారాయణ, అలాగే ఓరుగంటి నరేష్ మాదిగ, నీల భిక్షపతి మాదిగ, బక్క కిశోర్ మాదిగ, అక్బర్, బక్క నరేష్ మాదిగ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని మందకృష్ణ మాదిగ గారి పోరాట పటిమను కొనియాడారు.

# బీరంగూడ, పటేల్ గూడలో అధికారుల 'అక్రమ' పర్మిషన్ల బాగోతం: మునిగిన సెల్లార్లే సాక్ష్యం.. అయినా మారని తీరు!






"గత పది రోజుల క్రితమే వర్షానికి సెల్లార్లు నీట మునిగి వాహనాలు పాడైతే, కనీసం ఆ పరిస్థితులను గమనించకుండా మళ్లీ మళ్లీ అదే తరహాలో సెల్లార్లకు ఎలా పర్మిషన్లు ఇస్తున్నారు? పైసలకు ఆశపడి ప్రజల ప్రాణాలను, ఆస్తులను పణంగా పెడతా రా?" అంటూ స్థానికులు అధికారులను సూటిగా ప్రశ్నిస్తున్నారు.

**నిబంధనలకు పాతర - అధికారుల కనుసన్నల్లోనే!**

బీరంగూడ డివిజన్ పరిధిలోని పటేల్ గూడ ప్రాంతాల్లో సెట్‌బ్యాక్స్ అనే నిబంధనే లేకుండా పోయింది. అనుమతులు తీసుకున్నది జి ప్లస్ 2 కి అయితే, బిల్డర్లు మాత్రం జి ప్లస్ 4 లేదా 5 అంతస్తుల వరకు నిర్మిస్తున్నారు. సెల్లార్ల నిర్మాణాల్లో కనీస డ్రైనేజీ ప్రమాణాలు పాటించకుండా, ఇష్టారాజ్యంగా కడుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడటం లేదు. బిల్డర్ల అక్రమాలను అడ్డుకోవాల్సిన వారే, వారికి అండగా నిలవడం దారుణమని ప్రజలు మండిపడుతున్నారు. అధికారులారా.. కళ్ల ముందు జరుగుతున్న అక్రమాలను ఇంకా ఎన్ని రోజులు చూసీచూడనట్లు ఉంటారు? వర్షాలు పడితే సెల్లార్లు మునిగిపోయి వాహనాలు పాడైతున్నా, కనీసం చలనం లేని మీ తీరుపై చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ఇప్పటికైనా అక్రమ నిర్మాణాలపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలు పాటించని బిల్డర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో స్థానికంగా పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని బీరంగూడ మరియు పటేల్ గూడ వాసులు హెచ్చరిస్తున్నారు.






**అమీన్ పూర్, జూలై 07;(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

బీరంగూడ డివిజన్ పరిధిలోని పటేల్ గూడ లో బిల్డర్ల అరాచకాలు తారాస్థాయికి చేరాయి. పర్మిషన్లు ఒకలా ఉంటే.. నిర్మాణాలు మరొకలా జరుగుతున్నాయి. కనీస నిబంధనలను పాటించకుండా, అడ్డగోలుగా కడుతున్న సెల్లార్ల వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు మాత్రం మామూళ్ల మత్తులో ప్రజల సమస్యలను గాలికి వదిలేశారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**గత పాఠాలేవీ?**

కేవలం పది రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు బీరంగూడ డివిజన్ పరిధిలోని మరియు పటేల్ గూడ లోని పలు అపార్ట్‌మెంట్ల సెల్లార్లు చెరువులను తలపించాయి. సెల్లార్లలో పార్క్ చేసిన కార్లు నీట మునిగిపోయి, పడవలలా తేలుతూ వాహనదారులు భారీగా నష్టపోయారు. కళ్ల ముందే ఆస్తులు ధ్వంసమవుతుంటే స్థానికులు కన్నీరుమున్నీరయ్యారు.

**మళ్లీ అవే తప్పులు.. సెల్లార్లకు అనుమతులేలా?:**

ఒకవైపు పాత సెల్లార్ల పరిస్థితే ఇంత దారుణంగా ఉంటే.. ఇప్పుడు కొత్తగా కడుతున్న భవనాలకు ఏ ప్రాతిపదికన అనుమతులు ఇస్తున్నారో టౌన్ ప్లానింగ్ అధికారులు సమాధానం చెప్పాలని ప్రజలు నిలదీస్తున్నారు.

# నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉండాలి

**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**- జిల్లాలో వ్యవసాయ కార్యకలాపాలపై కలెక్టర్ సమీక్ష**




**మెదక్,జులై,7,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)**

జిల్లాలో ఖరీఫ్ వ్యవసాయ సన్నాహాలు, రైతులకు అవసరమైన వ్యవసాయ ఇన్‌పుట్ల సరఫరా, ప్రభుత్వ రైతు సంక్షేమ పథకాల అమలుపై జిల్లా కలెక్టర్ నేడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సకాలంలో అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంటల సాగు పురోగతి, వర్షపాతం పరిస్థితులు, నీటి లభ్యత, ఎరువుల నిల్వలు, పంటలలో తెగుళ్లు, కీటకాల నివారణ చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. వ్యవసాయ అధికారులు గ్రామస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ రైతులకు శాస్త్రీయ సాగు విధానాలు, సమతుల్య ఎరువుల వినియోగం, నేల పరీక్షలు, సూక్ష్మపోషకాల వినియోగం, నీటి యాజమాన్యంపై అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి, ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత పాటించాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖతో పాటు అనుబంధ శాఖలు సమన్వయంతో పనిచేసి రైతులకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో సంయుక్త వ్యవసాయ సంచాలకులు, జిల్లా వ్యవసాయ అధికారి, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 106 కేసుల కిలాడీ దొంగ అరెస్ట్: భారీగా బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం

**సంగారెడ్డి జిల్లా, జూలై 07:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లాలో వరుస ఇంటి దొంగతనాలతో పోలీసులకు సవాలుగా మారిన అలవాటు నేరగాడిని సీసీఎస్, గుమ్మడిదల పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. 106 కేసుల్లో నిందితుడిగా ఉన్న కోటపల్లి చంద్రి అలియాస్ శేఖర్‌ను పట్టుకుని, అతని వద్ద నుండి భారీ మొత్తంలో సొత్తును రికవరీ చేశారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, వివరాలు వెల్లడించారు. నేర చరిత్ర: 2007 నుండి నేర ప్రస్థానంనిందితుడు: కోటపల్లి చంద్రి అలియాస్ శేఖర్ (31), వృత్తి కారు డ్రైవర్, స్వస్థలం మహబూబ్‌నగర్ జిల్లా. రికార్డు: 80 పాత కేసులు, 26 కొత్త కేసులు కలిపి మొత్తం 106 కేసుల్లో నిందితుడు. జైలు జీవితం: ఇప్పటివరకు 19 సార్లు జ్యుడీషియల్ రిమాండ్‌కు వెళ్ళాడు. 25కు పైగా కేసుల్లో శిక్షలు పడినా నేర ప్రవృత్తి మారలేదు. 2024లో మేడిపల్లి పోలీసులు అరెస్ట్ చేయగా 14 నెలలు జైలులో ఉండి, 2025 అక్టోబర్‌లో విడుదలైన మూడు రోజులకే మళ్లీ దొంగతనాలకు పాల్పడ్డాడు. దొంగతనం చేసే విధానంనిందితుడు అత్యంత చాకచక్యంగా నేరాలకు పాల్పడతాడు: ఒంటరిగా ఉన్న ఇళ్లు, తాళం వేసిన అపార్ట్‌మెంట్‌లను టార్గెట్ చేస్తాడు. లైట్లు, ఫ్యాన్లు ఆన్ చేసి ఉంటే గమనించి, ఎవరూ లేరని నిర్ధారించుకున్నాక వెనుక వైపు నుండి ఇంట్లోకి చొరబడతాడు. చోరీ తర్వాత పారిపోవడానికి వెనుక తలుపులు తెరిచి ఉంచడం, తెల్లవారుజాము వరకు పొదల్లో దాక్కోవడం ఇతని శైలి. స్వాధీనం చేసుకున్న సొత్తు 22.5 తులాల బంగారు ఆభరణాలు. 60 తులాల వెండి ఆభరణాలు. రూ. 25,000 నగదు. ఎక్కడెక్కడ కేసులు ఉన్నాయి? గత ఎనిమిది



నెలల్లోనే 26 చోరీలు చేశాడు. ఇందులో మియాపూర్ (7), దుండిగల్ (2), గుమ్మడిదల (3), మేడిపల్లి (3), పటాన్‌చెరు (2), పోచారం (2) సహా అబ్దుల్లాపూర్‌మెట్, ఐడీఏ బొల్లారం, వనస్థలిపురం, జీనోమ్ వ్యాలీ, శామీర్‌పేట్, కీసర పోలీస్ స్టేషన్ల పరిధిలో కేసులు నమోదయ్యాయి. ఈ కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు వి. శివకుమార్, చి. ప్రసాద్ రావు, జిన్నారం సీఐ పి. రమణ రెడ్డి, ఎస్ఐలు కె. శ్రీకాంత్, కె. అరుణ్ కుమార్ మరియు సిబ్బందిని ఎస్పీ పరితోష్ పంకజ్ ప్రత్యేకంగా అభినందించారు. పటాన్‌చెరు ఎస్డీపీఓ ప్రభాకర్ పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ విజయవంతమైందని ఆయన పేర్కొన్నారు.

# ఒరిజినల్ పాస్పోర్ట్ పోయింది దొరికితే ఇవ్వగలరని విజ్ఞప్తి






**చేగుంట జులై 7 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండలం రెడ్డిపల్లి కాలనీకి చెందిన పల్లపు పోచవ్వ వైఫ్ ఆఫ్ మల్లేశం గ్రామం రెడ్డి పల్లి కాలనీ మండలశీ చేగుంట, జిల్లా మెదక్ నా యొక్క పాస్పోర్ట్ ఒరిజినల్ పోయినది. నేను చేగుంట నుండి రెడ్డిపల్లి కాలనీకి ఆటో ఎక్కి ఇంటికి పోతున్నాను, నా యొక్క బ్యాగులు డబ్బులు పాస్పోర్ట్ (ఒరిజినల్) పోయినాయి నా పాస్పోర్ట్ బ్యాగు డబ్బులు ఎవరికైనా దొరికినచో ఇవ్వగలరని నేను కోరుచున్నాను నా యొక్క మొబైల్ నెంబర్ 897730419 ఈ నెంబర్కు ఫోన్ చేసి మీకు దొరికినచో ఇవ్వగలరని కోరుచున్నాను.

# టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినఅధ్యక్షులు

**- నాగారం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్లసాని భూమయ్య యాదవ్**




**మేడ్చల్ నియోజకవర్గం జ్రులై 7** మేడ్చల్: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఇటీవల మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా మేడ్చల్ నియోజకవర్గంలోని 16 డివిజన్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల జాబితాను ప్రకటించిన నేపథ్యంలో, నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన ఎల్లసాని భూమయ్య యాదవ్ టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి, మాజీ డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తనకు డివిజన్ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని భూమయ్య యాదవ్ పేర్కొన్నారు.అనంతరం సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి భూమయ్య యాదవ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, నూతన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్-44పై నిఘా మరింత పటిష్ఠం

**- తూప్రాన్ టోల్‌గేట్ కంట్రోల్ రూమ్‌ను తనిఖీ చేసిన అదనపు ఎస్పీ**





**మెదక్,జులై,7,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)**
జాతీయ రహదారి-44పై భద్రతా పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్ సూచించారు. మంగళవారం తూప్రాన్ టోల్‌గేట్ వద్ద ఉన్న కంట్రోల్ రూమ్‌ను ఆయన పరిశీలించి సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు.ఎన్‌హెచ్-44పై వాహనాల రాకపోకలను నిరంతరం పర్యవేక్షిస్తూ అనుమానాస్పద వాహనాలు, వ్యక్తుల కదలికలను వెంటనే గుర్తించి సంబంధిత పోలీసు స్టేషన్లకు సమాచారం అందించాలని అధికా రులను ఆదేశించారు. సీసీ కెమెరాలు ఎల్లప్పుడూ పనిచేసే స్థితిలో ఉండేలా నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచిం చారు.ఈ సందర్భంగా కంట్రోల్ రూమ్‌లో అత్యవసర పరిస్థితుల్లో సిబ్బంది తీసుకునే చర్యలు, సమాచార సేకరణ, స్థానిక పోలీసు స్టేషన్లతో సమన్వయం, స్పందించే విధానాన్ని అదనపు ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సమయంలో ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే స్పందించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించడం ద్వారా నేరాల నియంత్రణతో పాటు రహదారి భద్రతను మరింత బలోపేతం చేయవచ్చని అదనపు ఎస్పీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ వెంట తూ ప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, ఎస్ఐ గంగరాజు, సిబ్బంది ఉన్నారు.

# గంజాయి వంటి మాదకద్రవ్యాల కట్టడికి పటిష్టమైన నిఘా

**- మద్యం విక్రయ కేంద్రాల పరిసరాల్లో ఆరోగ్యకర వాతావరణం కల్పించాలి**
**- టాస్క్ ఫోర్స్ బృందాల ద్వారా విస్తృత తనిఖీలు చేపట్టాలి.**
**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**





**మెదక్,జులై,7,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)**
గంజాయి వంటి మాదకద్రవ్యాల కట్టడికి పటిష్టమైన నిఘా ఏర్పాటు చేస్తూమత్తు పదార్థాలను నిర్మూలించుటకుతెలంగాణ ఎక్సైజ్ మరియు ప్రొహిబిషన్ శాఖ పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు.మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో ఎక్సైజ్ శాఖ పనితీరు పై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుత,జిల్లాలో మత్తు పదార్థాలు పూర్తిగా నిర్మూలించాలన్నారు. మత్తు పదార్థాల నియంత్రణపై పాఠశాలలు ,కళాశాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.జిల్లా ఎక్సైజ్ అధికారి నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలో మొత్తం 49 మద్యం దుకాణాలు, 5 బార్లు కు 2024-2025 వ సంవత్సరానికి 574.08 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చిందని, 2025 వ సంవత్సరానికి 410. 44 కోట్ల రూపాయలు ఆదాయం సమకూరిందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మత్తు పదార్థాలపై కఠినంగా వ్యవహరిస్తామని, పాఠశాలలో ,కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు నాగేశ్వరరావు, నరేందర్, సలాం ముస్తఫా, మాన్ సింగ్, రాజేష్, రామచందర్, ఖాజా ఆహమ్మద్, అరుణ, విజయ్ సిద్ధార్థ, హరీష్ లు పాల్గొన్నారు.

# అలియాబాద్‌లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా



**మేడ్చల్ నియోజకవర్గంఅలియాబాద జులై 7**
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా: అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అలియాబాద్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవంతో పాటు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్. వై. అశోక్ అన్న హాజరై మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్. వై. అశోక్ మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్ ఉద్యమం సామాజిక న్యాయం, సమాన హక్కుల సాధన కోసం కీలక పాత్ర పోషించిందని తెలిపారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన సేవలు యువతకు ఆదర్శమని కొనియాడారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జ్ తిపారం లక్ష్మణ్, కేశపాక రామచందర్, బంగారు శంకర్, అద్రస్‌పల్లి చంద్రశేఖర్, బాయ్కాడి వినోద్, ప్రేమ్‌కుమార్, సురేందర్‌తో పాటు గ్రామ యువకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
కార్యక్రమం అనంతరం ఉద్యమ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని, సామాజిక సమానత్వం కోసం ఐక్యంగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# కలెక్టర్ తక్షణమే సంక్షేమ హాస్టల్ల ను పర్యవేక్షణ చేయలి

**- విద్యార్థుల గోస వినేదెవరు**
**- బీసీ, ఎస్సీ,ఎస్టీ జిల్లా వేల్పర్స్ కుర్చిలకే పరిమితం**
**- యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు జగన్**



**మెదక్,జులై,7,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)**
జిల్లాలో హాస్టల్ల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా చాలా సమస్యలతో పరిమితమవుతున్నాయని యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు జగన్ అన్నారుఈ సందర్భంగా ఆయన పది రోజుల పాటు అన్నీ హాస్టలను పర్యవేక్షణ చేయడం జరిగిందని ఇంటర్ జూనియర్ కళాశాల విద్యార్థుల సమస్యలు తెలుసుకొని జగన్ మాట్లాడుతూ,బీసీ హాస్టల్ల పరిస్థితి దారుణంగా ఉందని వంద మంది వుంటే మూడు బాత్రుమ్స్ మాత్రమే వాడే పరిస్థితి ఉందని ఆయన అన్నారు ఎస్సీ ఎస్టీ హాస్టల్లో మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని ఉదయం రాగిజావ కూడా పెట్టడం లేదని ఆయన మండిపడ్డారు విపరీతమైన దోమలు కరుస్తున్న వార్డెన్లు పట్టించుకోవడంలేదని ఇప్పటివరకు కూడా దోమతెరలు లేనటువంటి హాస్టళ్ళు ఉన్నాయని ఆయన అన్నారు అపరిశుభ్రంగా హాస్టల్లో వెలబోతున్నాయని ఇంత జరుగుతున్న జిల్లా వేల్పల్స్ మాత్రం కుర్చీలకే పరిమితం అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కేజీబీవీ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి గురుకులాల్లో నీళ్ల చారుతో సరిపెడుతున్నారని అన్నారు. జూనియర్ కళాశాలలో విద్యార్థులకు భోజనం అమలు చేయాలని తక్షణమే కలెక్టర్ మేడమ్ అన్నీ హాస్టళ్లను సుడిగాలి పర్యటన గా చేసి సమస్యలు పరిష్కరం చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో యు ఎస్ ఎఫ్ ఐ మెదక్ నగర కార్యదర్శి చరణ్ నాయకులు రాజు, అర్జున్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలు బహూకరించడం అభినందనీయం



**తుర్కపల్లి, జూలై 7**
గ్రామానికి సీసీ కెమెరాలు బహూకరించడం అభినందనీయమని సర్పంచ్ బొత్తరాములు అన్నారు. తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామానికి చెందిన కొక్కొండ వెంకమ్మ జ్ఞాపకార్థం సీఐ కొక్కొండ బాలరాజు 11 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ భద్రత కోసం గ్రామానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని,దాతల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి దాతలు సహకరించి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుమ్మడి బాలరాజు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గజం వంశీ కుమార్, వార్డు సభ్యులు జింకల అలివేలు ఎల్లేష్ యాదవ్, గ్రామస్తులు పాల్గొన్నారు

# స్పందించిన అధికారులు

**- ఎస్ ఐ ఆర్ హెల్ప్ డిస్క్ లు ఏర్పాటు**

గ్రామ పంచాయితి కార్యాలయం - చేగుంట
మండలం. చేగుంట, జిల్లా. మెదక్
SIR హెల్ప్ డెస్క్

| క్రమ. సం | పోలింగ్ స్టేషన్ | పోలింగ్ స్టేషన్ ప్రాంతం | బిఎల్ఓ పేరు | ఫోన్ నెం. |
|---|---|---|---|---|
| 1 | 225 | జిల్లా పరిషత్ హైస్కూల్ చేగుంట - I | ఎస్. సుగుణ | 9640166098 |
| 2 | 226 | జిల్లా పరిషత్ హైస్కూల్ చేగుంట - II | ఎస్. రేణుక | 9491268378 |
| 3 | 227 | జిల్లా పరిషత్ హైస్కూల్ చేగుంట - II | ఎస్. పద్మ | 9666938352 |
| 4 | 228 | మండల పరిషత్ ప్రైమరి స్కూల్ చేగుంట - I | మానిష | 8919468871 |
| 5 | 229 | మండల పరిషత్ ప్రైమరి స్కూల్ చేగుంట - II | కె. శ్రీవాని భూమిక | 9398362821 |



**చేగుంట జూలై 7 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండల కేంద్రాల్లోని మేజర్ గ్రామ పంచాయతీ అయిన చేగుంట పట్టణంలో ఎస్ ఐ ఆర్ ఫారం లు విషయంలో ప్రజలు పడుతున్న ఇబ్బందుల దృశ్య నిన్న వచ్చిన పత్రిక ప్రకటనకు వెంటనే స్పందించిన ఏం ఆర్ ఓ అయిదు హెల్ప్ డిస్క్ లు ప్రజలకు అందుబాటులో ఏర్పాటు చేయడం జరిగింది దీనికి ప్రజలు హర్షం వ్యకం చేస్తున్నారని ప్రజల కోసం వెంటనే స్పందించినందుకు చాల సంతోషం అని వార్డు సభ్యులు ఆకులు సుఖేందర్ తెలియజేశారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..